నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 20 ఫిబ్రవరి 2025 | పేజీలు 8





# శివరాత్రి రోజు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు

- నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్
- శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ
- పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ప్రారంభమైన మహాశివరాత్రి భద్రత ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం పరిశీలించారు.ఆలయ క్యూలైన్‌లు, ఉభయ దేవాలయ పరిసరాలు,లడ్డు కౌంటర్,శివ స్వాముల క్యూలైన్, స్నాన ఘట్టాలు,శ్రీకృష్ణదేవరాయల గోపుర పరిసర ప్రాంతాలు,రథ మండపం, కమాండ్ కంట్రోల్,శ్రీశైల డ్యామ్ సమీపంలోని ఘాట్ రోడ్డు మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున

మిగతా 2లో



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# దేవతలారా..
# రారండి..!







- ఇల కైలాసంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- చండీశ్వరునికి ప్రత్యేక పూజలు
- శాస్త్రోక్తంగా ధ్వజారోహణ
- నేటి నుంచి స్వామి అమ్మవార్లకు వాహనసేవలు, గ్రామోత్సవాలు
- శ్రీశైలంలో వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి వేడుకలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీగిరిలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలారా రారండంటూ దేవస్థాన అధికారులు,ఆలయ అర్చకులు ఆహ్వానం పలికారు. బ్రహ్మోత్సవాలకు సారధ్యం వహించాల్సిందిగా బ్రహ్మదేవుడిని, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవంలో కన్యాదానం చేసేందుకు మహావిష్ణువును రావాలని ఆహ్వానించారు. పరమశి వుడి వాహనమైన నందిని చిత్రీకరించిన ధ్వజ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీశైలంలో బుధవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటిరోజు ఈవో శ్రీనివాసరావు దంపతులు,

మిగతా 2లో

## ప్రైవేటు వైద్య రంగాలు..
# పేదల ఆరోగ్యానికి భరోసానివ్వాలి

- ఎమ్మిగనూరులో వైద్యశాలల ఏర్పాటుకు సహకారం ఉంటుంది
- త్వరలో వంద పడకల ప్రభుత్వ వైద్యశాలను అందించబోతున్నాం
- హృద్రోగులకు అందుబాటులో సూదీ మందు
- డయాలసిస్ సెంటర్‌కు సహకారం అందిస్తా
- "స్వస్థ గ్రూప్స్" వైద్యులు మెరుగైన వైద్యం అందించాలి
- సాయిరాం హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి




జ్యోతిప్రజ్యోలన చేసి హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బివి.హాస్పిటల్ సిబ్బంది

## సనాతన ధర్మానికి నిలువుటద్దం
# మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ

- హిందూ సామ్రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు
- శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటంతో భారీ ర్యాలీ



6లో

కషాయ జెండాలతో శివాజీ డీజే పాటలతో బీజేపీ, వీహెచ్‌పి, హిందూ సంఘాలతో ర్యాలీ చేస్తున్న దృశ్యం

# వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర




ఛత్రపతి శివాజీ విగ్రహం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు కర్నూలు నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం పాత నగరంలోని బండిమెట్ట వద్దనున్న అంభాభవాణి ఆలయం నుంచి శివాజీ శోభయా త్రను విహెచ్‌పి రాష్ట్ర నాయకులు ప్రతాప్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

మిగతా 2లో




## రూ.72.78 కోట్లతో
# మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో 2025-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2024-25లో కేటాయింపులను దృష్టిలో ఉంచుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేటాయింపులు

మిగతా 6లో

# దేవతలారా..రారండి..!

(మొదటి పేజీ తరువాయి)



వేదపండితులు, అర్చకులు యాగశాల ప్రవేశం చేసి బ్రహ్మోత్సవ క్రతువులకు నాంది పలికారు.బ్రహ్మోత్సవాలు.. సృష్టి కర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో, క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణ లో, శివపరివార దేవతలలో ఒకరైన చండీ శ్వరుని నాయకత్వంలో నిర్వహించబడతా యని చెప్పబడుతుంది.అందుకే యాగశాల ప్రవేశ అనంతరం చండశ్వరునికి ప్రత్యేకం గా పూజాదికాలు జరిపారు.11 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు స్వామిఅమ్మవార్లకు విశేష వాహన సేవలు, గ్రామోత్సవం ఉం టుంది.ఆలయంలో ఆగమ శాస్త్రా నుసారంగా ఉత్సవ ప్రారంభ పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలోని శ్రీ స్వామివార్ల యాగశాలలోయాగశాల ప్రవేశం చేశారు.వేదపండితులు చతుర్వేద పారాయణలు చేసి వేదస్వస్తి నిర్వ హించారు. అధ్యాపకులు లోక కల్యా ణాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్స సంకల్పా న్ని పఠించారు.తరువాత పుణ్యాహవచనం జరిపించారు.చండీశ్వరపూజ జరిపించారు. అనంతరం కంకణాలకు శాస్త్రోక్తంగా పూజ లు జరిపి కార్యనిర్వహణాధికారి కంకణాన్ని ధరించారు. అలాగే రుత్విగ్వరణం, అఖండ స్థాపన.వాస్తుపూజ, వాస్తుహోమం, రుద్రక లశస్థాపన,పం చవరణార్చనలు జరిపించా రు. అనంతరం బ్రహ్మో త్సవ క్రతువులకు అంకురార్పణ చేశారు. సాయంత్రం 7 గంటలకు ధ్వజారోహణ,భేరి పూజ కార్యక్ర మాలను నిర్వహించి సకల దేవతలకు ఆహ్వాన సూచికగా ధ్వజపతాకాన్ని



ఆవిష్కరించారు.

**నేడు భృంగివాహనసేవ :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారులు భృంగి వాహనసేవలో భక్తులకు దర్శనమిస్తారు.స్వామి అమ్మవార్లను ప్రత్యే కంగా అలంకరించి ఆలయ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ తరలి రావాలి :** శ్రీశైల క్షేత్రం సంప్రదాయాన్ని అనుసరించి ఏటా శ్రీశైల మల్లన్నకు రెండుసార్లు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని స్థానాచా ర్యులు పూర్ణానంద ఆరాధ్యులు తెలిపారు.

సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఏడు రోజుల పాటు,మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు 11 రోజులపాటు జరిపిస్తామన్నారు. బ్రహ్మోత్సవ క్రతువులన్ని సంప్రదా యబద్ధంగా, శాస్త్రోకంగా నిర్వహిస్తా ం అని భక్తులందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని తరించాలని ఆయన ఆకాంక్షించారు.

**భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భం గా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎం.శ్రీనివా సరావు తెలిపారు.శివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం పూజల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.భక్తులకు ఎలాంటి లోటు లేకుండా తగు చర్యలు తీసుకుంటు న్నాం. బ్రహ్మోత్సవాలకు అధికసంఖ్యలో భక్తులు శ్రీశైలానికి తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోని తరలించాలని భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తాం అని తెలిపారు. ప్రధానంగా త్రాగునీరు,వసతి సౌకర్యం,వైద్యం,పారిశుద్ధ నిర్వహణ ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి



సారించామన్నారు.క్యూలైన్లో వేచి ఉండే భక్తులకు నిరంతరం త్రాగునీరు, అల్పాహా రం అందజేస్తామన్నారు.సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి శ్రీ స్వామి అమ్మవార్ల సంతృప్తికర దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకుంటామని,భక్తులు సైతం దేవస్థానా నికి సహకరించాలని ఎక్కడైనా చిన్న లోటుపాట్లు ఉన్న సరిదిద్దుకుంటామన్నారు.

## శివరాత్రి రోజు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పీ మాట్లాడుతూ..శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి ముందు రోజు శివరాత్రి రోజున 2వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య తలత్త కుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.పాతాళగంగ వద్ద పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు అప్ర మత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలుపాటించాలన్నారు.భక్తులందరికీప్రశాంత వాతావరణంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగించేలా అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు.భక్తులు



కమాండ్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న దృశ్యం

సైతం పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నం ద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు,ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్,ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, ప్రసాదరావు, చంద్రబాబు,సురేష్ కుమార్ రెడ్డి,దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చత్రపతి శివాజీ శోభయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ అభివృద్ధి కోసం అహర్నిషలు చత్రపతి శివాజీ కృషి చేశారని కొనియాడారు. అనంతరం శోభయాత్ర పాత నగరం నుంచి ప్రారంభమై పూలబజార్ మీదుగా పాత కంట్రోల్ రూం కూడలి నుంచి కిడ్స్ వరల్డ్ మీదుగా వివేకానంద సర్కిల్ వద్దకు చేరుకుని ముగిసింది.

అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు



# ప్రైవేటు వైద్య రంగాలు..పేదల ఆరోగ్యానికి భరోసానివ్వాలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ వైద్య రంగం లో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసానిచ్చేలా ముందుకు పోవాలని, ఇలా ఎన్ని ప్రైవేట్ వైద్యశాలలు ఎమ్మిగనూరు వస్తాయంటే ముందుండి ఆహ్వానిస్తాం, ఎందాకైన ప్రోత్సహి స్తామంటూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వీవర్స్ కాలనీలో అదునా తనమైన పరికరాలతో ఏర్పాటైన స్వస్థ గ్రూప్స్ సాయిరాం హాస్పిటల్‌ను బుధవారం అట్టహాసంగా ఎమ్మెల్యే బి.వి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ వైద్య రంగం రోగులను ఇబ్బంది పెట్టకుండా మెరు గైన వైద్యం అందించడంలో ముందువుండాలన్నారు. ఎం తో అదునాతనమైన పరికరాలతో ప్రైవేట్ వైద్యశాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యం గా ఎమ్మిగనూరు పట్టణంలో 24 గంటలు వైద్య సేవలు అందించే హాస్పిటల్స్ లేవని స్వస్థ గ్రూప్స్ వారు పున: ప్రారంభించిన సాయిరాం వైద్యశాలలో 24 గంటలు వైద్య సేవలు అందించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులకు అను గుణంగా ప్రైవేట్ వైద్యశాలల తరహాలలో ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలను కూడా వంద పడకల ఆసుపత్రిగా అతి త్వరలో ఎమ్మిగనూరు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేతులు మీదుగా అరంభించి అందుబాటు లో ఉంచుతామన్నారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో గుండెపోటును నివారించే ఇంజక్షలన్ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రైవేట్ వైద్యశాలలో కూడా గుండెవ్యాధి నిపుణులు ఉన్నట్లుయితై అక్కడికి కూడా ప్రభుత్వం సూది మందులు అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తామన్నారు. మధుమేహం వ్యాధితో బాధపడు తూ, కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎమ్మిగనూరు లో డయాలసిస్ సెంటర్ చాలా ముఖ్యమని, అందుకోసం వైద్యశాలలో ఆ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి సహకా రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఉన్నత అధి కారులు, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**కర్నూలు తరహాలో వైద్యరంగం ఎదగాలి :** జిల్లా పశ్చిమ ప్రాంతానికి ఆరోగ్య సమస్యలు తీర్చాలంటే ఎమ్మిగనూరు ప్రాంతం జిల్లా కేంద్రం కర్నూలు తరహాలో వైద్య రంగం ఎదిగిపోవాలని ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి ఆకాం



క్షించారు. ఇప్పటికే ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు అందుబాటు లోకి వస్తున్నాయని, ఇదే తరహాలో ప్రైవేట్ వైద్యులు ముందుకు వచ్చి వైద్యశాలలను ఏర్పాటు చేసుకొని తక్కువ ధరలకు ఆర్యోగ సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఇందుకు తన మద్దతు ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

**అత్యవసర కేసులను అన్ని వేళల పర్యవేక్షిస్తాం .. డాక్టర్ తల్లం శబరీ గిరీష్ :** ఎమ్మిగనూరు ప్రాంతంలో వైద్య రంగానికి మార్పులు తీసుకువస్తూ అత్యవసర కేసులను అన్ని వేళల పర్యవేక్షిస్తామని సాయిరాం హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ తల్లం శబరి గిరీష్ పేర్కొన్నారు. బుధ వారం వీవర్స్ కాలనీలోని సాయిరాం హాస్పిటల్ పున: ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మా వైద్యశాలలో 24 గంటలు ఆరోగ్య సమస్యలపై సేవలు అందించేందుకుసిబ్బంది అందుబాటులో ఉంటుందన్నారు. ఇక్కడ అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు.అంతేకాక వైద్య పరికరాలతో మెరుగైన వైద్య అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశాలలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో ఉండాయన్నారు.

**పేదల ఆరోగ్య సమస్యలకు అందుబాటులో వైద్యం .. స్వస్థ గ్రూప్ సభ్యులు జహిర్ మూల్లా, ఈడిగ నరసింహ గౌడ్ :** ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్వస్థ గ్రూప్స్, స్టార్ కేర్ యాజమాన్యాలు సంయుక్తంగా వైద్య సేవలు అందిచేందకు అందుబాటులోకి వచ్చామని, ఎలాం టి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా వీవర్స్ కాలనీలోని



సాయిరాం వైద్యశాలలో అత్యవసర చికిత్సలు పొంది ఆరోగ్యాలను పదిలం చేసుకోవాలని స్వస్థ గ్రూప్ సభ్యులు జహిర్ మూల్లా, ఈడిగ నరసింహ గౌడ్‌లు వెల్లడించారు.

# పేదల ఆరోగ్యాలకు భరోసా సిఎంఆర్ – ఎమ్మెల్యే బుడ్డా

## – రూ.15 లక్షల సిఎంఆర్ చెక్కులను పంపిణీ



లబ్ధిదారులకు సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, ఇది పేదలకు వరంలాంటిదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 15లక్షలను 18 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుడ్డా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీకారం చుట్టిందని అన్నారు. నిరుపేదలైన ప్రజలు ఆసుపత్రిల్లో చూపించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడకుండా ఉండాలని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యాలకు భరోసా నివ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్దే ధ్యేయంగా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిలా కృషి చేశానని అన్నారు. అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ శక్తి వంచన లేకుండా ప్రజలకు సేవలందిస్తానని , నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి సైనికుడిలా పోరాడుతానని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమను ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డాకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లో పట్టుబడిన వారికి జరిమానా

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కర్నూలు 3వ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన మొత్తం 20మందిపై కేసులు నమోదు చేసి కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరిచారు. జెఎఫ్ఎంసి జడ్జి వీరందరికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 5మందికి ఒక్కొక్కరికి రూ.3,500లు జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్‌లో పట్టుబడ్డ 15మందికి ఒక్కొక్కరికి రూ.1000లు జరిమానా విధించారు.



డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్‌లో పట్టుబడిన నిందితులు

# నన్నూరులో అంగన్‌వాడీ భవనం పునఃప్రారంభం



అంగన్‌వాడి భవనాన్ని పునఃప్రారంభించిన అధికారులు,నాయకులు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో బైరెడ్డి కాలనీలో ఉన్న అంగన్‌వాడి భవనాన్ని ఎస్‌డిఎస్ ఎస్‌డిపిఓ బాలమణి,ఎంపిడిఓ శ్రీనివాసులు, గ్రామ టిడిపి నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డిలు బుధవారం పునఃప్రారంభించారు. గ్రామ పరిధిలోని ఒకటి రెండు,మూడు,నాలుగు సచివాలయాలకు మౌలిక వసతులు కల్పించి బైరెడ్డి నగర్‌లో ఉన్న ఐదవ సచివాలయానికి ఫ్లోరింగ్ మంచినీళ్ల ట్యాంకు వంటగది నిర్మాణం తదితర మరమత్తు పనులు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో దాదాపు రూ.5లక్షలతో పూర్తి చేయడం జరిగిందని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుస్ ఏఈ శ్రీనివాసులు,పిఆర్‌ఏఈ నరేంద్రనాథ్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నజిమా, గ్రామ టిడిపి నాయకులు తలారి విజేయుడు, బుజ్జప్ప,హుస్సేన్,సర్కార్, మాజీ కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్, ఎల్ఐసి మద్దయ్య,సుబ్బారెడ్డి,దాసరి మునిస్వామి అయ్యన్న,వార్డు సభ్యులు సర్దార్ బెగ్,మధు,మైనార్టీ నాయకులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో కలశాభిషేకం



పూజల్లో పాల్గొన్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ద పుణ్య క్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో స్వామికి కలశాభిషేకం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి మఠం బృందావనానికి ప్రాణదేవుడు, గ్రామదేవత మంచాలమ్మ, శ్రీ మఠం ప్రాంగణంలో ఉన్న బృందావనాలకు కలశాభిషేకం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, మఠం సిబ్బంది లోక కళ్యాణం నిమిత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులను పీఠాధిపతి ఆశీర్వాధించారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులపై విచారణ చేసిన ఏఎస్పీ



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో ముడిమాల కళ్యాణి ఫిర్యాదు మేరకు నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ కేసుపై నంద్యాల ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ విచారణ చేశారు. బుధవారం గ్రామంలో ప్రజల నుంచి సమాచారం సేకరించారు. 2024 డిసెంబర్ 24న కులం పేరుతో దూషించారన్న కళ్యాణి ఫిర్యాదు మేరకు మద్ది సాయి, మద్ది శ్రీనివాసులు, శేఖర్‌తో పాటు మరో ఇద్దరిపై మహానంది ఎస్ఐ కేసులు నమోదు చేశారు. ఈ కేసుపై ఆమె విచారణ చేపట్టారు.

# విశిష్ట ఐడీ ఉన్నవారికే పీఎం కిసాన్ నగదు జమ



మహిళా రైతులతో మాట్లాడుతున్న ఏవో

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి తదనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని విశిష్ట 11 అంకెల ఐడీ పొందిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ నగదు జమ అవుతుందని, సాగు భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒకే రకమైన పంటలు సాగు చేయడం వల్ల భూమిలోని సారం తగ్గిపోవడంతో క్రిమి కీటకాలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ఒకే రకమైన పంటను సాగు చేయకుండా పంటల మార్పిడి విధానాన్ని చేపట్టాలని ఆయన అన్నారు. వరి తరువాత మినుము, పెసర, శనగ, వేరుశనగ వేయడం వల్ల సుడి దోమ, తుంగలో వైరస్ నివారించవచ్చునని, జొన్న, మొక్కజొన్న తరువాత కంది సాగు చేస్తే కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి, మహేంద్ర యాదవ్, స్వర్ణలత, రేనుక, రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చాలి

**కర్నూలు రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు హామీని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిరెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయలలో మహిళా సమాఖ్య ముఖ్య నాయకురాళ్ల సమావేశం నగర కార్యదర్శి భారతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పావని,వెంకటేశ్వరమ్మ, సువర్ణ,శైలజ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మహిళా నాయకురాళ్లు

# ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ సాధన అవసరం

## – డాక్టర్ శంకర్ శర్మ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఆత్మరక్షణ కోసం బాలికలు ప్రతి రోజు కరాటే,ఊషా లాంటి యుద్ధ క్రీడల్లో సాధన చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. బుధవారం నగరంలోని గాయత్రీ ఎస్టేట్ నందు రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ఊషా పోటీలకు ఎంపికైన 66మంది క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 21వ తేదీ వరకు రాజమండ్రిలో జరగబోయే ఖేలో ఇండియా ఊషా పోటీలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఊషా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




క్రీడాదుస్తులు అందచేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

# టెన్నికాయిట్ పోటీలలో రాణించాలి : డిఎస్‌డిఓ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాజమండ్రిలో జరగబోయే 48వ రాష్ట్ర స్థాయి సీనియర్ టెన్నికాయిట్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని డిఎస్‌డిఓ భూపతి రావు, న్యాయవాది శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను కళాశాల ప్రిన్సిపల్ రాజీతో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడల్లో సాధన కోసం ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు శ్యామల,సురేష్,రవి,గోకారి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన క్రీడాకారులతో అతిథులు

# ప్రతి వీధిలో పారిశుద్ధ్యం పకడ్బందీగా నిర్వహించాలి

**:– నగరపాలక కమీషనర్ ఎస్ రవీంద్రబాబు :– పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రానీయొద్దు**

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో ప్రతి వీధి చివరి వరకు పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమీషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదేశించారు. బుధవారం ఆయన నగరంలోని ఆదిత్యనగర్,సంపత్ నగర్,గురు రాఘవేంద్ర నగర్, బిర్లా కాంపౌండ్ అలాగే వడ్డేగేరి కెవిఆర్ గార్డెన్స్ కాలనీ సమీపంలోని హంద్రీనది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య,జంగిల్ క్లియరెన్స్ పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జన నివాసాలతో పాటు సమీపంలో ఉన్న నదీ పరివాహక ప్రాంతాల్లో,ఖాళీ స్థలాలను సైతం శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పారిశుద్ధ్యానికి సంబంధించి ప్రజల నుండి పదే పదే ఫిర్యాదులు రానీయొద్దని పేర్కొన్నారు. కార్యక్రమలలో ట్రైనీ ఏఈ మహేష్, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్ కుమార్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కమీషనర్ రవీంద్రబాబు

# సున్నం కొట్టి శుభ్రం చేసే దిక్కే లేదు..

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** 6లక్షల జనాబాకు తాగునీరు అందించేందుకు రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన తాగునీటి ట్యాంకులకు సున్నం కొట్టి పరిసరాలను శుభ్రం చేసే వారే లేరని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి,ఎస్ అన్వర్ బాష,ఎన్ శ్రీనివాసరెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ పక్కనున్న తాగునీటి ట్యాంకు పరిసరాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థ,సచివాలయంలో దాదాపు 20మంది దాకా ఉన్న ఇంజనీర్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సూపరింటెండెంట్ ఇంజనీరు,మున్సిపల్ కమీషనర్‌లు వెంటనే తాగునీటి ట్యాంకులను వాటి పరిసరాలను పరిశీలించి సున్నం కొట్టి శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ఎస్ నాయకులు నాగరాజు,సివి వర్మ,మహమ్మద్ యూనుస్, రమణగౌడ్, మద్దిలేటి, శశి కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కార్పోరేట్ వైద్యశాలలకు ధీటుగా
# అవుకు వైద్యశాలను అభివృద్ధి చేస్తా
■ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి



**అవుకుమేజర్,న్యూస్ః** కార్పోరేట్ వైద్యశాలలకు ధీటుగా అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారము అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తన సొంత నిధులతో రూ. 25లక్షల రూపాయలతో వైద్య పరికరాలను అవుకు వైద్యశాలలోనే సంబంధించిన డాక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ గతంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినప్పుడు అత్యాధునిక మెడికల్ పరికరాలు అత్యవసర పరికరాల కొరత గురించి వైద్యులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన మంత్రి తన సొంత నిధులతో రూ. 25లక్షల రూపాయలు వెచ్చించి డెంటల్ పరికరాలతో సహా మూడు రకాల మెడికల్ పరికరాలను డాక్టర్లకు అందజేయడం జరిగింది. కార్పోరేట్ ఆసుపత్రికి ధీటుగా అవుకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు అందించాలని వైద్యులకు మంత్రి సూచించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి సంబంధించిన ఏ అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. గత ప్రభుత్వంలో కేవలం వైద్యశాలను నిర్మించి అందులో మౌళిక వసతులు కల్పించకపోవడంతో వైద్యశాలలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ధికంగ లోటును ఎదుర్కొన్నప్పటికీ వైద్యశాలకు తదితర రంగాలకు మౌళిక వసతులను కల్పించడంతో ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వై.వి పక్కీరారెడ్డి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, అవుకు మండలం టీడీపీ అద్యక్షుడు ఉగ్రసేనా రెడ్డి, గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ అరున్ నాయక్, టీడీపీ నాయకులు, ఎస్.పి రంగనాయక్, మారం భాస్కర్ రెడ్డి, ఆవుల నాగిరెడ్డి, వీరారెడ్డి, నంద్యాల రమణ, బాల మద్దిలేటి , పలువురు టీడీపీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలికిన దృశ్యం

## శ్రీ సుంకులమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ ః** కల్లూరు అర్బన్ 35వ వార్డులో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవాలయంలో బుధవారం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే గౌరు చరితకు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి తీర్ధప్రసాదాలు అందచేశారు. అలాగే మహా శివరాత్రి పండుగ సందర్భంగా శివస్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని శివస్వాములకు అన్నదానం చేశారు.



శివస్వాములకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా తమ గ్రామానికి చెందిన ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చినట్లు పెద్దదేవళాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నానుగొండ కృష్ణారెడ్డి, డిస్ రామలింగం తెలిపారు. తమ గ్రామానికి చెందిన పాతలావత్ వెంకటసుబ్బమ్మకు రూ. 45 వేల చెక్కు, సంకల బాలన్నకు రూ. 35 వేల విలువ చేసే చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఎవరికైనా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి అర్హులైన వారందరికీ ఆర్ధిక సహాయం అందేలా తాము కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.



చెక్కులు పొందిన వారితో టీడీపీ నాయకులు

# సమిష్టి కృషితో ఆర్‌యు అభివృద్ధికి కృషి చేస్తా

### - నూతన ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన వి వెంకట బసవరావు



ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకట బసవరావు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సమిష్టి కృషితో రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉప కులపతి ఆచార్య వెంకట బసవరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీ ప్రాంగణంలోని విసి చాంబర్ నందు ఆయన ఉప కులపతిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థుల సహకారంతో వర్సిటీ అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రర్ విజయ్‌కుమార్ నాయుడు, సిడిసి డీన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ నరసింహులు, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సుందరానంద పుచ్చలు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు విసిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సేవా రంగంలో రాణించాలి : విసి**

ఈ నెల 3 నుండి 9వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో జరిగే జాతీయ ఇంటిగ్రేషన్ క్యాంపులో సత్తా చాటిన వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ప్రశంసపత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండ 20 నుండి 26వ తేదీ వరకు సెయింట్ జోసెఫ్ యూనివర్సిటీ బెంగళూరులో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులను సైతం ప్రత్యేకంగా అభినందించారు.

## పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు రక్షణ కల్పిస్తాయి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః** పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వ్యాధుల బారిన పడకుండ రక్షణ కల్పిస్తాయని డెమో అధికారి శ్రీనివాసుల శెట్టి అన్నారు. బుధవారం నగరంలోని డాక్టర్స్ కాలనీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అరోరానగర్ 56,57 సచివాలయాల నందు జరుగుతున్న టీకాల కార్యక్రమాలలో డెమో అధికారి శ్రీనివాసుల శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణి,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వ్యాధుల బారిన పడకుండ రక్షణ కల్పిస్తాయన్నారు. కావున తల్లులు తమ పిల్లలకు సమయానుసారంగా వ్యాధి నిరోధక టీకాలు 100శాతం ఇప్పించాలని తెలిపారు. అలాగే అమ్మాయిలకు 18సం॥లు నిండిన తర్వాత అబ్బాయిలకు 21సం॥లు నిండిన తర్వాత వివాహాలు చేయాలన్నారు. ప్రతిఒక్కరు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రశేకర్‌రెడ్డి, ఆరోగ్య విద్యాబోధకురాలు పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డెమో శ్రీనివాసుల శెట్టి

## మంత్రి ఫరూక్‌ను సన్మానించిన ఇమాముల సంఘం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనం కోసం రూ. 45కోట్లు నిధులను మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందికి లబ్ధి చేకూరుతుంది. 5వేల మంది ఇమాములు, 5వేల మంది మౌజన్లు గత ఆరు నెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారు. ఈ నిధుల మంజూరులో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్‌ను నంద్యాల జిల్లా ఇమాముల సంఘం, ఇస్లామిక్ విద్యవేత్తలు, మతపెద్దలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫీజ్ అంజద్‌బాషా సిద్దిఖీ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ముస్లిం మతగురువుల గౌరవ వేతనాల కోసం రూ. 45కోట్లు విడుదల చేయడం మైనారిటీ సంక్షేమానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్‌ను ఘనంగా సన్మానించారు.



మంత్రి ఫరూక్‌ను కలిసిన ఇమాముల సంఘం నాయకులు

## పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ ః** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రణాళికబద్దంగా చదువుకోవాలని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్

### శాశ్వత లోక్‌అదాలత్‌లో
# కేసులు సత్వర పరిష్కారం

**కల్లూరు, మేజర్ న్యూస్ :** శాశ్వత లోక్ అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కారం చేసుకోవచ్చని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ తెలిపారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో శాశ్వత లోక్ అదాలత్ కోర్టులో ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చారు. నంద్యాల నివాసి అయిన పి వంశీ 2022 ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులో చేరారు. వాది వంశీ కళాశాలకు 6నెలలు మాత్రమే హాజరయ్యారు. అతని తండ్రి అనారోగ్య పరిస్థితి కారణంగా కళాశాలకు హాజరు కాలేదు. వాది కళాశాల నుండి 10-9-2024 నుండి తన ఎస్ఎస్‌సి,ఇంటర్ ఇతరిత్ర సర్టిఫికేట్లు ఇవ్వాలని ప్రతివాదిని అభ్యర్థించారు. అయితే ప్రతివాది మొత్తం రూ. 3లక్షల ఫీజు కడితేనే మేము నీకు సర్టిఫికేట్లు ఇస్తామని లేదంటే ఇవ్వమన్నారు. దీంతో వాది వంశి శాశ్వత లొక అదాలతను ఆశ్రయించారు. దింతొ శాశ్వత లొక అదాలత్ వారు ప్రతివాది ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల వారికి నోటీసులు పంపి ఇరువురి మధ్య ఆమోదయోగ్యమైన రాజీ కుదిర్చి సమస్యను పరిష్కరించారు. రాజీ సమయంలో ప్రతివాది తమ కళాశాలలో వాది డిపాజిట్ చేసిన సర్టిఫికేట్లను లోక్ అదాలత్ బెంచ్ సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి శివశంకర్‌రెడ్డి, డి రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.



వాదికి సర్టిఫికేట్లను అందచేస్తున్న జడ్జి

## శ్రీ సుంకుల పరమేశ్వరిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ ః** పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండల పరిధిలోని చెట్లమల్లాపురం గ్రామంలో మహా గణపతి,కుమారస్వామి,నందీశ్వర,పూర్వక పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ సముదాయము విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్ట మరియు శ్రీశ్రీశ్రీ సుంకులపరమేశ్వరి ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన కాటసాని రాంభూపాల్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, చాకలి మధు,పురుషోత్తంరెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట రమణ,భక్తులు పాల్గొన్నారు.







# శ్రీగిరి మార్గం.. భక్తజన పరవశం




నల్లమల అడవుల గుండా పాదయాత్రగా వస్తున్న భక్తులు

## ■ నల్లమలలో శివ నామస్మరణ ■ అడుగడుగునా ఆధ్యాత్మిక సందడి

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** ఎత్తయిన కొండలు..లోతైన లోయలు..పక్షుల కిలకిలరావాలు..పచ్చని గొడుగు కింద పయనం..అణువణువునా ఆధాత్మిక చింతన..దట్టమైన నల్ల మలలో 40 కి.మీ నడకదారిలో పది రోజుల పాటు శివనామస్మరణ మార్మోగనుంది.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా వేలాదిమంది శివ మాలధారులు, మొక్కుబడులున్న భక్తులు ఈమా ర్గంలో మల్లన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్తారు.శివరాత్రి పది రోజుల ముం దు నుంచి నడక యాత్ర ఆరంభమవుతుంది. నల్లములలో సాగే ఈదారి పలు ప్రత్యేకతలు సంతరించుకుంది. ఎన్నో చారిత్రక,ఆధ్యాత్మిక క్షేత్రాలు కొలువై ఉన్నాయి.నల్లమలలో శ్రీభ్రమరాంబమల్లి కార్జునులు కొలువైన శ్రీగిరికోన శివ నామస్మరణతో మార్మోగుతోంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభంతో స్వామి అమ్మవార్ల దర్శనార్థం పాదచారులు తరలొస్తు న్నారు. మాలధారణ చేసిన శివస్వాముల దీక్షా విరమణ తంతు మొదలైంది. కన్నడి గులు సైతం అధికంగా తరలివస్తున్నారు.అడవిలో 43 కి.మీలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాదచారులు ఆత్మకూరు మండలం వెంకటా పురం,గ్రామం చేరుకుని అక్కడి నుంచి అరణ్యమార్గంలో 40 కీ.మీలు ప్రయాణించాలి.వెంకటాపురం నుంచి నాగలూటి క్షేత్రానికి 8 కి.మీలు, అక్కడ నుంచి పెచ్చెర్వుకు 11.5 కి.మీలు, భీముని కొలనుకు 13 కి.మీలు,శిఖారానికి 2.5 కి.మీ.అక్కడి నుంచి శ్రీశైలానికి 5 కి.మీలు నడవాల్సి ఉంటుంది...

**భక్తుల అండ..కోర్కెల కొండ :** భగవంతుని సన్నిధిలో మదిలోని కోరికలు చెప్పుకొంటే తీరుతాయనేది భక్తుల విశ్వాసం. శ్రీశైలానికి కాలినడవన వెళ్లే భక్తులు పెచ్చెర్వు నుంచి భీముని కొలను వెళ్లే మార్గంలో మెట్లదారిలో కోరికల కొండ ఉంది.పాదచారులు రాళ్లతో ముడుపులు కట్టి భక్తితో మొక్కి మెట్ల మార్గం గుండా నడిచి వెళ్లడం తరతరాలుగా వస్తున్న ఆన వాయితి,దేవదేవుని ప్రధమ గణాల్లో ఒక జైన వీరభద్రుడు అండగా ఉండటంతో మొక్కలు తీరుస్తాడన్నది భక్తుల నమ్మకం.

**మొదలవుతుంది ఇలా..:** రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం చేరుకుంటారు.ఇక్కడ భక్తుల సౌకర్యార్థం అన్నదాన శిబిరం నిర్వహిస్తున్నారు.కాలినడకన నల్లమల మార్గంలో ప్రయాణించాల్సి వుంటుంది.

**నాగలూటి-ముఖ ద్వారం :** నల్లమలలోని నాగలూటి క్షేత్రం శ్రీశైల ముఖ ద్వారంగా ప్రసిద్ధిగాంచింది.శివనిగణాలలో ప్రదముడైన వీరభద్రుడు ద్వారపాలకుడు.శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తులు మెట్ల మార్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా వెళ్లాలని, రక్షకుడిగా నిలవాలని పూజలు చేస్తారు.ఈ ఆలయాన్ని 15వ శతాబ్దంలో విజయనగర రాజులు నిర్మించారని కొందరు చెబుతుండగా ఆలయ గోపురంపై ఉన్న తాబేలు,పాము,బల్లి వంటి చిత్రాలను బట్టి చాళుక్య రాజులు నిర్మించారని మరికొందరి వాదన.నాగలూటి గూడెం చెంచులు,చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పండగ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

**శిఖర దర్శనం.. :** శిఖర క్షేత్రంలోని నందీశ్వరున్ని కొమ్ముల మధ్య నుంచి శ్రీశైల క్షేత్రం ప్రధాన గర్భాలయాన్ని దర్శించుకుంటే పునర్జన్మ ఉండదని శివ పురాణంలో పేర్కొన్నారు.శ్రీశైల ఉప ఆలయాల్లో శిఖర క్షేత్రం ఒకటి. శిఖరేశ్వరం నుంచి శ్రీశైలానికి శిఖర దర్శనమని పేరు.శిఖరేశ్వరం నుంచి గర్భాలయాన్ని వీక్షించేందుకు భక్తులు పోటీపడుతుంటారు.

**భక్తులకు విడిది..పెచ్చెర్వు :** పెచ్చెర్వు చెంచు గిరిజన గూడెం బ్రిటిష్ కాలంలో ఏర్పాటైంది. అప్పటి బ్రిటిష్ దొరలు సరకుల రవాణా సౌకార్యార్థం గ్రామాన్ని అభివృద్ధి చేశారు.అప్పట్లో నిర్మించిన ఆసుపత్రి శిలాఫలకం, బ్రిటిష్ దొరల కార్యాల యాలు, శిథిల భవనాలు,పురాతన బావి దర్శనమిస్తాయి.నాగలూటి క్షేత్రం నుంచి వచ్చిన భక్తులు రాత్రి ఇక్కడ విడిది చేసి తిరిగి ఉదయం శ్రీశైలానికి తమ నడక యాత్రను కొనసాగిస్తారు.

**ధైర్యాన్నిచ్చే..భీముని కొలను :** పాండవుల వనవాసం సమయంలో నీటి కోసం భీముడు గదతో కొట్టడంతో ఈ కొలను ఏర్పాటైందని పురాణ గాథలు చెబుతున్నాయి. పెచ్చెర్వు నుంచి పాదచారులు భీముని కొలను మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది.ఎత్తైన కొండలు,పెద్ద పెద్ద రాతి బండలు దాటుకుంటూ రావాలి.ఈ ప్రాంతం సముద్రమట్టానికి 585 మీటర్ల ఎత్తులో ఉంటుంది.కొలను నుంచి భక్తులు 60 మెట్లు పైకెక్కగానే కైలాస ద్వారం చేరుకుంటారు.ఈ మెట్లు ఎక్కి పైకి చేరుకోవాలంటే వ్యయప్రయాసలు తప్పవు.ఎత్తైన కొండలు,లోయలు ఉండటం వల్ల తగు జాగ్రత్తలు పాటించాల్సిందే.

### శ్రీశైలంలో ప్రారంభమైన మహాశివరాత్రి

## శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ

### శివ స్వాములకు స్పర్శ దర్శనం ప్రారంభం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** మహా శివ రాత్రి శివదీక్షా జ్యోతి ర్ముడి సమర్పణ కార్యక్రమం శ్రీశైలంలో బుధవారం ప్రారంభమైంది.భక్తుల సౌకర్యార్థం మార్చి 5 తేదీ వరకు దీక్షావిరమణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.జనవరి 19 తేదీన శివమండల దీక్షను,జనవరి 8వ తేదీన అర్ధ మండల దీక్షను స్వీకరించిన భక్తులు ఈ దీక్షా విరమణ సమయంలో జ్యోతిర్ముడిని (ఇరుముడిని) సమర్పిస్తారు.ఈ సందర్భంగా ఉదయం మనోహర గుండం వద్ద శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజాదికాలు జరిపించారు.హోమగుండానికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపించి హోమాగ్నిని ప్రజ్వలింపజేశారు.తరువాత శివదీక్షాధారులు నమశ్శివాయ పంచాక్షరీ నామస్మరణతో శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం ప్రారంభమైంది.కాగా శివదీక్షను స్వీకరించిన భక్తులకు చంద్రవతి కల్యాణ మండపం నుండి ఆలయ తూర్పు మాడవీధి ద్వారా ప్రత్యేకదర్శనము క్యూలైన్ ద్వారా నిర్ణీత వేళలలో స్వామివార్ల దర్శనం కల్పించబడుతుంది.అధిక సంఖ్యలో దీక్షావిరమణ చేసే భక్తుల కోసం మూడు వంతులుగా పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించబడ్డాయి.ఈ సిబ్బంది అంతా శివదీక్షా శిబిరాలలో నిరంతరం ప్రత్యేక విధులు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు,స్వామివార్ల ఆలయ ప్రధానార్చకులు కె.శివప్రసాద్ స్వామి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడి సమర్పిస్తున్న శివ స్వాములు



ఆలయ క్యూలైన్లలో కిక్కిరిసిన శివ స్వాములు

## మల్లన్న ప్రసాదం..మధురం

- బ్రహ్మోత్సవాలకు 35 లక్షల లడ్డు ప్రసాదాల తయారీ
- మరో నాలుగు లక్షల ఉచిత లడ్డు ప్రసాదాలు
- నాణ్యతా ప్రమాణాలతో తయారీ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** తిరుమల వెంకన్న ప్రసాదం తర్వాత శ్రీశైలం మల్లన్న ప్రసాదానికి అంతటి ఆదరణ ఉంది.మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అందజేసే లడ్డూ ప్రసాదం తయారీలో దేవస్థానం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తోంది.శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అంచనా మేరకు 40 లక్షల లడ్డూలను సిద్ధం చేస్తున్నారు. అందులో 35 లక్షలు లడ్డు ప్రసాదాలు భక్తులకు విక్రయించేందుకు,మరో నాలుగు లక్షల లడ్లు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో 35 వేల వరకు, శని,ఆది,సోమవారాలు,పర్వదినా ల్లో 70 వేల వరకు లడ్డూ లను తయారు చేసేవారు.శివరాత్రి సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తులం దరికీ కావాల్సిన లడ్డు ప్రసాదాలను అందజేసేందుకు దేవస్థానం చర్యలు చేపట్టింది.అధిక సంఖ్యలో సిబ్బందిని అందుబాటులో ఉంచి అవసరమైన మేరకు తయారు చేస్తున్నారు.నెలకు సగటున 30 లక్షల నుంచి 25 లక్షల లడ్డూను దేవస్థానం విక్రయిస్తుంది.శ్రావణ, కార్తీక మాసాల్లో,దసరా,శివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల్లో రూ.3కోట్ల మేరకు లడ్డూలు విక్రయిస్తున్నారని తెలిసింది.

## శ్రీ కాళహస్తి దేవస్థానం వారిచే మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి దేవస్థానం వారు శ్రీశైల మల్ల న్నకు పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ఉప కార్యనిర్వహణాధికారి ఎన్.ఆర్. కృష్ణారెడ్డి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్య క్రమములో శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రధానా ర్చకులు సంబంధం గురుకుల్,అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగో పురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసులు,అధికారులు, అర్చకులు, వేద పండితులు, శ్రీ కాళహస్తి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు.అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు మరియు వైదిక సిబ్బంది మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఉప కార్యని ర్వహణాధికారి వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.

# వైద్యవృత్తిచాలా పవిత్రమైనది..ఎమ్మెల్యే జయ సూర్య

**సామాజిక ఆరోగ్య కేంద్రానికి మాండ్ర కృషి అభినందనీయం**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని సమాజ్గా ఆరోగ్య కేంద్రంలో బుధవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ వైద్యవృత్తి చాలా పవిత్రమైనదని ఎమ్మెల్యే గిత్త అన్నారు.ప్రభుత్వ వైద్యులు సిహెచ్సి సెంటర్లో సిజరిన్ లేకుండా ప్రసవాలు, ఆపరేషన్లు చేస్తున్నారని ఇది గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే గిత్త కొనియాడారు. అంతేకాకుండా ఈ వైద్యశాల పిహెచ్సి సెంటర్ నుండి సామాజిక ఆరోగ్య కేంద్రంగా మారడం మాండ్ర శివానందరెడ్డి కృషియన ని గతటీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు కృషి వల్ల ఈ హాస్పిటల్ రూపురేఖలు మారాయని దాదాపుగా ప్రైవేట్ హాస్పిటల్స్ దీటుగా మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు.మిడుతూరు వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సి ఎస్ సెంటర్కు పోస్టుమార్టం రూమ్ కావాలని ప్రత్యేకంగా డాక్టర్ తిరుపతి కోరారు. దీని పై స్పందించిన ఎమ్మెల్యే ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యేకంగా కోరినానని త్వరలోనే మంజూరు అవుతుందని ఎమ్మెల్యేఅన్నారు. అనంతరం డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ఈ వైద్యశాలలో ముఖ్యంగా గైనిక్ సర్జన్ డాక్టర్ల కొరత ఉందని డాక్టర్ తిరుపతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగాత్వరలోనే భర్తీ చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ర సురేం ద్రనాథ్ రెడ్డి,మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పలుచని మహేశ్వర్ రెడ్డి వంగాల శివరామిరెడ్డి సర్పంచ్ జయ లక్ష్మమ్మ ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో దశరథ రామయ్యటిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి,కే.రాజశేఖర్‌రెడ్డి,రామేశ్వర్‌రెడ్డి డి.వెంకటేష్ రెడ్డి. నరసింహ గౌడ్ సబ్బు బాషా, సుధాకర్ యాదవ్ మొల్ల చాకర్ వలి,ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్, డాక్టర్లు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మానికి నిలువుటద్దం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సనాతన ధర్మాన్ని స్థాపించడానికి శ్రీఛత్రపతి శివాజీ చేసిన కృషి హిందూసామ్రాజ్య స్థాపనకు నాంది పలికిందని..మొఘలులను ధీటుగా ఎదుర్కొని తన కరవాలంతో గడగడలాడించిన మరాఠా యోధుడు ధీరుడు శ్రీఛత్రపతి శివాజీ అని బీజేపీ,వీహెచ్‌పి, హిందూ సంఘాల నేతలు రమేశ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయి, సందీప్, చింతలపల్లెవాసు, సుధాకర్, సంఘమిత్ర శ్రీనివాసులు, చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. బుధవారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని భరతమాత గుడి వద్ద నుంచి ఆయన చిత్రపటంతో ఊరేగింపుగా కషాయ జెండాలను చేతపట్టి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 17ఏళ్ళ వయస్సులోనే యుద్ధంతో పాల్గొని అరితేరిన యుద్ధవీరుడుగా మొఘలులను గడగడలాడించి వారి కోటలను కైవసం చేసుకున్న ధీరుడు అన్నారు. శివాజీ మహారాజ్ చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలన్నారు. శ్రీశైల క్షేత్రంలోని శ్రీభ్రమరాంబికా దేవిని ధ్యానం చేస్తూ శివాజీ మహారాజ్ కూర్చుంటే అమ్మవారు ప్రత్యక్షమై నీకు నేను ఒక ఖడ్గాన్ని బహుకరిస్తున్నానని ఇది నువ్వు పట్టుకున్నంత కాలం ఒక యుద్ధంలో నీకు ఎదురు లేదన్నారు. ఈ ఖడ్గాన్ని పట్టుకుని హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించమని కటాక్షించినట్లు ఆ భవానీ ఖడ్గాన్ని చేతపట్టుకుని శివాజీ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించారన్నారు. ర్యాలీలో కషాయ జెండాలతో రెపరెపలాడుతూ హిందూ సంఘాల యువకులు శివాజీ మహారాజ్ పాటలతో హోరెత్తిస్తూ పట్టణంలోని భరతమాత గుడి వద్ద నుంచి శ్రీనివాససెంటర్, కల్పనాసెంటర్ మీదుగా బైర్మల్‌వీధి, ఆంజనేయస్వామి గుడి వరకు ర్యాలీగా హిందూ నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈర్యాలీలో భారీ ఎత్తున చిన్నారులు, పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

# రూ.72.78కోట్లతో మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

(మొదటిపేజి తరువాయి..)


12వ వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్


మాజీ చైర్‌పర్సన్ కౌన్సిలర్ దేశం సులోచన


బడ్జెట్ వివరాలను పరిశీలిస్తున్న కౌన్సిల్ సభ్యులు

చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైన 10శాతం పెంచుతూ కేటాయింపులు చేయాల్సి ఉంటుంది. కాని ఈ బడ్జెట్‌లో పెంచడం ఏమో కాని గతం కంటే 10శాతం బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో కోత విధించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.56,81,35,000కోట్ల బడ్జెట్ అంచనా వేయగా సవరించిన బడ్జెట్ అంచనాలు రూ.46,88,27,000కోట్ల వరకు వివిధ పద్దుల్లో మున్సిపాలిటీకి వచ్చినట్లు చూపించారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.52,08,08,000కోట్లు కేటాయింపులు చేస్తున్నట్లు బడ్జెట్ అంచనాల్లో ప్రకటించారు. అందులో రెవెన్యూ ఆదాయాన్ని వివిధ పద్దుల నుంచి రూ.52కోట్లు రావచ్చని అధికారులు అంచనా వేశారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పైన పన్నులు, నీటి పన్నులు, వాణిజ్య బోర్డులపైన పన్నులు వసూలు మ్యుటేషన్ ఫీజు వసూలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజు, షాపుల బాడుగలు, టౌన్‌ప్లానింగ్, స్టాంపు డ్యూటీ ద్వారా వచ్చే ఆదాయం, ఇతరముల నుంచి వచ్చే ఆదాయం రూ. 52కోట్లు కాగా మూలధన ఆదాయం 15ఫైనాన్స్ నిధులు, జిజి ఎంపి,ఎంపీ ల్యాడ్స్, ఇతర కేంద్ర ప్రభుత్వ నిధులు, నైట్ షెల్టర్, కెపాజిటీ బిల్డింగ్, ట్రాయింగ్, స్ట్రీట్ వెండర్స్ రాష్ట్ర ప్రభుత్వ నిధులు, తదితరముల నుంచి వచ్చే నిధులు మొత్తం 2070.00 కోట్లు కాగా మొత్తం వనరుల ద్వారా మూలధన రాబ డి, రెవెన్యూ ఆదాయం మొత్తం కలిపి రూ.72,78,08,08 కోట్లు గా బడ్జెట్ కూర్పు చేశారు. అందు కు ఖర్చుల్లో చూస్తే ఉద్యోగుల జీత భత్యాలకు ఎన్ఎంఆర్ జీతా లు, పట్టణంలోని కమ్యూనిటీ టాయిలెట్స్, నిర్వహణ ఖర్చులు, ప్రత్యేక శానిటేషన్ ఖర్చులు, తదితర ఖర్చులు వంటి వాటికి రూ.19,24,46,000కోట్లు కేటాయించారు. పరిపాలన ఖర్చుల కింద రూ.2,77,53,000కోట్లు, కార్యకలాపాలు, నిర్వహణ కింద రూ. 24,98,65, 000కోట్లు, వివిధ రకాల కార్యక్రమాల కింద రూ. 44,75,000 లక్షలు ఇతర ఖర్చులు రూ.30, 00,000 లక్షలు మొత్తం రెవెన్యూ ఖర్చులు రూ.47,75,39,000 కోట్లు, మూలధన వ్యయం కింద రూ. 23,67,00,000కోట్లు ఖర్చులు, రెవెన్యూ,మూల ధనం వ్యయాలు కలిపి మొత్తం రూ.71,42,39,000 కోట్లుగా ఖర్చులు కింద చూపించారు. మున్సిపాలిటీకి అన్ని రకాల ఖర్చులు పోగా 2025-26లో దాదాపు రూ.1.35కోట్లు మిగులుగా ఉండబోతుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన కమిషనర్ నిరంజన్‌రెడ్డి బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. కౌన్సిలర్లు శ్యాం సందర్‌లాల్, దేశంసులోచనలు బడ్జెట్‌పై మాట్లాడారు.

# దేవాలయం ప్రక్కన మద్యంషాపులను తొలగించాలి

**ఆదోని, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణం కొత్త బస్టాండు రోడ్డు సుంకలమ్మ దేవాలయం ప్రక్కన కొత్తగా ఏర్పాటు చేసిన న్యూ దీప్తి వైన్స్ షాపును తొలగించాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్,నాగరాజు, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, మోహన్, తదితరులు పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ, వైన్‌షాపు దేవాలయం, మసీదు, స్కూలు వద్ద ఏర్పాటు చేయడంతో అక్కడి కాలనీ వాసులు భక్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైన్‌షాపును వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ సిఐకి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం తన కార్యాలయంలో ఉయ్యాలవాడ మండలం అర్ జంబులదిన్నె గ్రామానికి చెందిన వంగల వెంకటలక్ష్మమ్మకు రూ.1,50,000 చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థలాల క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసుకోండి


తహసీల్దార్ కుమారస్వామి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గత కొన్నేళ్లుగా తమ అధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీక రించుకోవడం కోసం ఆయా సచివాలయాలో దరఖాస్తు చేసుకొవచ్చునని తహసీల్దార్ కుమారస్వామి కోరారు. బ దవారం ఆయన మట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 ప్రకారం అభ్యంతం లేని ప్రభుత్వ భూమి నందు గల అనధికార అక్రమణలను క్రవ లబద్ధీకరించు నిమిత్తం గ్రామ సచివాలయం నందు ధరఖా స్తు చేసుకోవడం కోసం అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. 150గజాలు వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారని కాక పోతే లబ్దిదారుడు గాని ఆ కుటుంబసభ్యులు గాని ఐటీ చెల్లింపుదారులై ఉందరాదన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనం ఉంటే అనర్హులు అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మర్గదర్శకాల ప్రకారం 150 గజాల వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించక్కరేదన్నారు. లే అవుట్లలాలు, మాస్టర్ ప్లాన్, జోనలైన్లు. నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాలు, క్రమబద్ధీకరణ చేయరని ఖాళీ స్థలంలో ఇల్లు కట్టుకున్నా కూడా క్రమబద్ధీకరణకు అనర్హులను పెర్కొన్నారు. దరఖాస్తు అనంతరం అర్హులైన వారిపేరు మాత్రం సచివాలయ ఱ0 దగ్గర జాబితాను ప్రకటిస్తారని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అనుమానాస్పద మృతి


మృతి చెందిన నరేష్( ఫైల్ ఫోటో)

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ కు చెందిన ఎల్ నరేష్ (32) సంవత్సరాలు అనే వ్యక్తి కర్నూల్లో నగరంలోని ఓ హోటల్లో బస చేసి బుధవారం అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎల్ నరేష్ అనే వ్యక్తి హైదరాబాదులో ఎలక్ట్రికల్ సేల్స్ మెన్ గా పని చేస్తున్నాడు.ఈనెల 22వ తారీఖున హైదరాబాద్ నుండి కర్నూల్ కు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి కి ఎదురుగా ఉన్న ఓ హోటల్ మరియు లాడ్జిలో బస చేశాడు ఉదయం పూట నగరంలోని కొన్ని షాపులకు తిరిగి సేల్స్ మాన్ గా తిరిగి డ్యూటీ చేసి వచ్చి రాత్రికి లాడ్జిలో నిద్రించేవాడు. బుధవారం రోజు లాడ్జి బాయ్ రూమును క్లీన్ చేసేందుకు త లుపుతట్ట గా ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి తోటి ఉద్యోగులతో కలిసి తలుపు తీయడంతో అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిసి విషయాన్ని యజమానికి తెలిపాడు వెంటనే హోటల్ యజమాని మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడవ పట్టణ ఎస్ఐ మన్మధ విజయ్ అనుమానాస్పద మృతి కింద కేసు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి..!

**-హాజరైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య**




**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** శిక్షణ నైపుణ్యం ద్వారా మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థిక శక్తిగా నిలవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధ వారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిఆర్‌డిఏ సెర్ప్ ఆధ్వర్యం లో పొదుపు మహిళల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థాపకత అవగాహన శిక్షణా కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ధ్రువీక రణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతి అన్నారు. పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కిం దన్నారు. డ్వాక్రా మహిళలకు భూ పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది తెలుగుదే శం ప్రభుత్వమే అన్నారు. గతంలో టీడీపీ హయాంలో నందికొట్కూరు మండలంలో 126 మందికి భూ పంపిణి చేయడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో ఆ భూము లు అక్రమణకు గురైనాయని వాటిని విచార ణ జరిపి లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల కు అండగా ఉంటుందని పేర్కొన్నారు. డిఆర్డి ఏపీడీశ్రీధర్‌రెడ్డి,ఎంపీడీఓ సుబ్రహ్మ ణ్యంశర్మ, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్వో త్తమ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ కాంత్ రెడ్డి, ఎసి యం అంబమ్మ,ఏపీయం శ్రీనివాసులు, సుబ్బయ్య, చంద్రకళ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మార్తమ్మ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## ఏవి సుబ్బారెడ్డి ఇంటి వెనుక టిడిపి కార్యకర్తల సమావేశం

**-హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ -భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పి ప్రమోద్**



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ సమావేశం స్వర్గీయ టిడిపి కార్యకర్త అట్లా శ్రీదేవి నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. తెదేపా నేత ఏవి సుబ్బారెడ్డి స్వగృహంలోనే ఉండడం, ఆయన ఇంటి వెనుకనే తెదేపా సమావేశం జరుగుతుండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. పట్టణ రూరల్ సిఐలు చిరంజీవి మురళీధర్ రెడ్డి, పట్టణ,రూరల్ ఎస్సైలు షేక్ నగీన ,హరిప్రసాదులు, పోలీసులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** బిసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలను స్థానిక ఎంపిడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్‌లు పరిశీలించారుఈ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 55 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. వీటి కోసం ఆన్ లైన్ ద్వారా 489 మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు. 55 యూనిట్లకు రూ. 1.18 కోట్లు లబ్ధిదారులకు లబ్ధి చేకూరడం జరుగుతుందన్నారు. మొత్తం 489 మంది ధరఖాస్తు చేసుకోగా అందులో 257 మంది హాజరయ్యారన్నారు. బ్యాంకర్లు ధరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించి ధృవపత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ, ఏపీజీబి,యూనియన్‌బ్యాంకు అధికారులు,పంచాయితీ కారదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం సైబర్ నేరాలు సమాజానికి చీడ పురుగులా మారాయని ఇటీవల మరింత పెరిగి పోతున్నాయని అందుచేత విద్యార్థులు ఈ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోనెగండ్ల సీఐ గంగాధర్ కోరారు. బుధవారం గోనెగండ్లలోని మోడల్ స్కూల్ యందు విద్యార్థులకు సైబర్నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో నేను సైబర్ స్మార్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపే వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైన సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీనెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇ-శ్రామ్ కార్డు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, తాపీ మేస్త్రీలు, తదితర రంగాలలో పని చేసే కార్మికులందరూ ఇ-శ్రామ్ కార్డులను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. అసంఘటిత రంగంలో పని చేసే కుల వృత్తుల వారందరూ ఈ కార్డుకు అర్హులని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే కార్మికులతో పాటు చేనేత, అంగన్‌వాడీ కార్మికులు కూడా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్డు తీసుకున్న వారికి ఒక ప్రత్యేక యూనివర్సల్ అకౌంట్ నంబర్ గల కార్డును జారీ చేస్తారని అన్నారు. ఈ కార్డు దారులు ప్రభుత్వ, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలతో పాటు ఒక ఏడాది పాటు ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన పథకం ప్రయోజనాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇ-సేవా కేంద్రాలు, సచివాలయాలు, ఇంటర్నెట్ కేంద్రాలలో ఈ కార్డులను పొందవచ్చునని అన్నారు.

## కొరట మద్ది , దుర్వేసి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండలంలోని కొరట మద్ది, దుర్వేసి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కందులు కనీస మద్దతు ధరపై నాఫెడ్ సహకారంతో ఏపీ మార్కెట్ ద్వారా ఒక క్వింటాలు 7550కి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించి రైతులు కందుల కొనుగోలు రిజిస్ట్రేషన్ ను ఆర్ఎస్కే సిబ్బంది వద్ద చేపించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను రైతు సేవా కేంద్రం సిబ్బంది దగ్గరకు రైతులు వెళ్లి తమ ఆధార్ కార్డు, ఆధార్ కు లింకు అయిన ఫోను మరియు పాసుపుస్తకం తీసుకొని వెళ్లి ఆ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు. కనీస మద్దతు ధరపై దాన్యం కొనుగోలులో, పంట నష్టపరిహారంలో,యాంత్రికరణ సబ్సిడీలో అనగా డ్రోన్ సబ్సిడీలలో, సబ్సిడీ ఎరువుల కొనుగోలు సమయంలో,పంటల బీమాసబ్సిడీ అమలులో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు గుర్తింపులో ఆధార్ కార్డు ఎలానో భూమికి ఈ కార్డు అలాంటిదని,ఇప్పటివరకు గడివేముల మండలంలో 3018 రైతులు మాత్రమే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకున్నారు. మిగతా రైతులందరూ చేపించుకోవాల్సిందిగాతెలియజేశారు. ఈ నెల28వవరకు అవకాశం ఉందన్నారు.



## గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక సమావేశం



సమావేశం లో మాట్లాడుతున్న అధికారులు.

**సి. బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ ఇసిస్టెంట్లతో ఎంపీడీఓ ప్రతేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా పంచాయతీ రాజ్ మరియు ఆర్,డి కమీషనర్ కృష్ణ తేజ , జిల్లా పీస్ అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు గ్రామాలను అన్ని రకాలుగా అన్ని రంగాలలో మర్చి 31 లోగ ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఇందుకు గ్రామ పంచాయితీ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సర్పంచులు, ప్రజల భాగస్వామ్యం తో గ్రామాలలో వేసవిని దృష్టిలో పెట్టుకొని శుద్ధమైన త్రాగునీరు అందించాలన్ని, ఇంటి పన్ను, చెత్త నుండి సంపద కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ సర్వేలు, ప్రతి గృహానికి మరుగుదొడ్లు నియామకం పై సర్వే, గ్రామాలను మురికి,చెత్త లేని గ్రామాలుగా పచ్చదనం, పరిశుభ్రత కు పెద్ద పిటా వేసి గ్రామం. గ్రామాలను అభివృద్ధి చేయాలనీ ఈఓఆర్డి తెలిపారు. గ్రామలలో క్లోరినేషన్ నీరు తప్పక అందించాలని అందుకు చర్యలు తీసుకోవాలని, నీటిసమస్య తేలేత్తకుండా చూడాలని ఆర్డబ్లీఎస్ ఏఈ గోనె నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. రాణెమ్మ, ఈఓఆర్డి. ఈశ్వరయ్య స్వామి, ఆర్డబ్లీవ్ఎస్ ఏ ఈ. గోనెనాయక్, పంచాయతీ సెక్రెటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా

## రంజాన్ పండుగను జరుపుకోవాలి

**మసీదుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

**ముస్లిం పెద్దలతో ఎమ్మెల్యే బీవీ సమీక్షా**



మైనార్టీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** త్వరలో రంజాన్ మాసం ఉపవాసం దీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భ ంగా ప్రశాంత వాతవరణంలో పండుగను జరుపుకోవాలని ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ మసీదుల పెద్దలతో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి సమీక్షా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతాలకు అతీతంగా మహమ్మద్ ప్రవక్త చూపిన సందేశాన్ని పాటించి ముం దుకు పోవాలన్నారు. ఇమామ్ మౌజనులకు 45 కోట్లు నిధులు విడుదల చేయడం పట్లఎమ్మిగనూరు మైనార్టీ తరఫున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. మైనార్టీల పరిరక్షణ కొరకు చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం ఆయా మసీదుల పెద్దలు పలు సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మసీదుల వద్ద నీటి సమస్య, ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మసీదుల వద్ద షెడ్డులు నిర్మాణం, ప్రతి రోజు పరిశుభ్రత, విద్యుత్ దీపాలు ఏర్పాటు, విద్యుత్ సరఫరా, పోలీసుల బందోబస్త్, వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయాలని వివరించారు. పై తెలిపిన సమస్యలను రంజాన్ మాసం ప్రారంభం కాకముందే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ వాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎమ్మిగనూరుకు పెద్ద చరిత్ర ఉందని అలాగే కొనసాగించాలని, ప్రస్తుతం ఎమ్మెల్యే బీవీ తండ్రి బీవీ మోహన్ రెడ్డి బాటలో పయనిస్తున్నారన్నారు. తెలుగు దేశం పార్టీ ముస్లింలకు చేసిన కృషి ఎవరు చేయలేరన్నారు. వక్ఫ్ బిల్లు వ్యతిరేకంగా కొంతమంది ర్యాలీలు చేయడం బాధాకరమని, టీడీపిపై అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే వక్ఫ్ బోర్డులో ఎవరైనా మసీదులకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతేచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఎండబ్ల్యూఓ సబియా పర్వీన్, డిఎస్పీ ఉపేంద్ర బాబు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వక్ఫ్ బోర్డు అధికారి సయ్యద్ సోహెల్, టీడీపి మైనార్టీ సెల్ అధ్యక్షులు హుసేన్ పీరా, ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహమ్మద్, ఆయా మసీదుల పెద్దలు, ముస్లిం మైనార్టీలు, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాల స్థాయి వంద పడకలను పెంచేందుకు కృషి చేస్తా

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:**ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాల స్థాయిని 30 పడకల నుండి 50 పడకలకు ఎలా పెంచామో అలాగే 50 నుండి 100 పడకలకు పెంచేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం వైద్య అధికారులు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద పడకల వైద్యశాలపై ఇదివరకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించామన్నారు. జిల్లా లోనే అత్యధికంగా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అనేక సేవలు అందించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి శభాష్ అనిపించుకోనేలా పనిచేస్తామన్నారు. ఆళ్ళగడ్డలోని ప్రైవేట్ ఆసుపత్రి యజమానులు కూడా వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిని ఇలా డెవలప్ చేస్తే మా పరిస్థితి ఏంటని మొరపెట్టుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ 100 పడకల ఆసుపత్రి కావాలని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంజరిగిందని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ సమస్యను లేవనెత్తుతానన్నారు. అలాగే ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ కొరత, సరైన ఎక్విప్మెంట్ లేవని తన దృష్టికి వచ్చిందని త్వరలోనే సీఎం చంద్రబాబు తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు అయిపోయిన అనంతరమే 100 పడకల ఆసుపత్రి అలాగే మిగిలిన పనులను కూడా మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. రాబోవు వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య విషయలపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆరోగ్య శాఖ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ తరపునుంచి హృదయ రక్ష అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అలాగే 108 వాహనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హృదయ రక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు గుండె సంబంధిత , ఆయాసం ,చెస్ట్ పెయిన్ మొదలగు వంటి సేవలను వైద్యులు అందిస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. రూ. 45 వేల రూపాయల విలువ గల ఇంజెక్షన్ ప్రభుత్వ తరపున ఉచితంగా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలన్నారు. వైద్యశాల సూపర్డెంట్ డా. సుజాత, వైద్యుల బృందం, ఎన్జీవోల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

సూర్య



# జర్నలిస్టుల పక్షపాతి ఏపియూడబ్ల్యూజే



డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్,ఏపియూడబ్ల్యూజే నాయకులు

- జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థ ఏపియూడబ్ల్యూజే
- సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం
- యూనియన్ డైరీ ఆవిష్కరణలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సమస్యల కోసం వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ ఏపియూడబ్ల్యూజే యూనియన్ అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన చాంబర్‌లోని ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరల్నిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఏపియూడబ్ల్యూజే ఉన్న గత కొన్ని దశాబ్దాలుగా వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. జర్నలిస్టులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తున్న యూనియన్ ఏపియూడబ్ల్యూజే అన్నారు. గతంలో న్యూస్ పేపర్లు,ఎలక్ట్రానిక్ మీడియా చానళ్లు మాత్రమే ఉండేవని ప్రస్తుతం సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలామంది యూట్యూబ్ చానల్ పెట్టుకుని ఎవరికి నచ్చిన విధంగా వారు వార్తలు ఇస్తున్నారని అన్నారు. యూట్యూబ్ చానల్ చేస్తున్న హడావుడి వల్ల మెయిన్ స్ట్రీమ్ మీడియాకు కూడా ఆదరణ తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు. యూట్యూబ్ చానల్స్ విషయంలో కొన్ని నిబంధనలు అవసరమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించి చట్టాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనియన్లు కూడా సోషల్ మీడియా విషయంలో తమ వైఖరి తెలియజేయాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయకపోతే భవిష్యత్తులో జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందని సూచించారు. కనుక ఎవరు జర్నలిస్టులో ఎవరు కాదో యూనియన్లు కూడా గుర్తించుకొని వారికి సహకారం అందించాలన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తాము ఎల్లవేళల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు నాయకులు జి కొండప్ప,కె నాగరాజు, ఏపియూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షుడు ఎన్‌వి సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు,ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్‌గౌడ్,జిల్లా కోశాధికారి అంజి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న,సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్,రాష్ట్ర సమితి సభ్యులు కె దేవేంద్రరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జాలవాడి భాషా,జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహాల్, నాయకులు సూర్యబాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన డిఆర్‌డిఏ పిడి



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైవి రమణారెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషాను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

# పిటిషన్లు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టండి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రీసర్వే జరిగిన గ్రామాల్లో సబ్ డివిజన్ ఎఫ్ లైన్‌కు సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సిసిఎల్‌ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ మాట్లాడుతూ రీసర్వే గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బ్లాక్ బౌండరీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద జరుగుతున్న రీసర్వే గ్రామాలను సందర్శించి సిబ్బందికి సూచనలు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ సదస్సులు,గ్రామసభలలో వచ్చిన అర్జీలకు ఎండార్స్‌మెంట్లు నాణ్యతతో ఉండే విధంగా చూసుకోవలని ఎఫ్‌పిఓఎల్‌ఆర్ మ్యూటేషన్ ఫాం-8 జనరేషన్‌కు సంబంధించి పురోగతి సరిగా లేదని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా, జాయింట్ కలెక్టర్ బి నవ్య, డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2లోగా సర్వే పూర్తి కావాలి

## - నేటి నుంచి పి-4 సర్వే ప్రక్రియ ప్రారంభం



సర్వే ప్రక్రియపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాల్లో సచివాలయ సిబ్బందిచే పి-4 సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎంపీడీఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పి-4 సర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీపీఓ వేణుగోపాల్, డీఎల్‌డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్య విధాన సర్వే ప్రక్రియను సచివాలయ సిబ్బందిచే నేటి నుంచి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అట్టడుగు స్థాయి ఉన్న 20శాతం కుటుంబాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సూచించిన వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10శాతం కుటుంబాలను గుర్తించి వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పరిపూర్ణ డేటా సేకరిస్తే ప్రభుత్వం సమర్థవంతంగా ప్రణాళికలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# మహానంది క్షేత్రంలో దేవతా వస్త్రాలను బహూకరణ



ఆలయ ఈవోకు వస్త్రాలను అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామివార్లకు ఉపయోగించేందుకు అవసరమయ్యే దేవతా వస్త్రాలను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డికి దాతలు విరాళంగా అందజేశారు. బుధవారం ధర్మవరంకు చెందిన గోరకాటి రఘునాథ్‌రెడ్డి, ప్రమీళ దంపతులు, డోలా తిరుపతిరెడ్డి, సౌజన్య దంపతులు ఈ వస్త్రాలను ఆలయ ఈవోకు అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలలో మూలవరులకు, ఉత్సవమూర్తులతో పాటు బ్రహ్మనందీశ్వర స్వామికి, వినాయక, గరుడనందీశ్వర స్వామివార్లకు అలంకరించేందుకు, ఉత్సవాలలో వాడే వేదిక వస్త్రాలు, కలశ వస్త్రాలు, ధ్వజారోహణ వస్త్రంలను దాతలు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం - మంత్రి బి.సి



అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.

## రీసర్వే ఎస్ఓపి ప్రకారం పొరపాట్లకు తావులేకుండా

# రీసర్వే ప్రక్రియను చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ భాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రీసర్వే ఎస్ ఓపి (స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్) ప్రకారం పొరపాట్లకు తావులేకుండా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ భాషా రెవెన్యూ,సర్వే శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సునాయన ఆడిటోరియంలో ఏపి రీసర్వే ప్రాజెక్టు నిర్వహణపై రెవెన్యూ,సర్వే సిబ్బందికి కలెక్టర్ రంజిత్ భాషా,జాయింట్ కలెక్టర్ బి నవ్యలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రీసర్వే ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద రీసర్వే ప్రక్రియ జరుగుతోందన్నారు. జీఓ ఎమ్ఎస్ నెం: 30ప్రకారం అనధికారిక మరియు అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జెసి బి నవ్య మాట్లాడుతూ మన జిల్లాలో పైలెట్ గ్రామాలుగా 25 గ్రామాలను ఎంపిక చేసుకుని రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ సి వెంకట నారాయణమ్మ,ఆర్డీఓ సందీప్ కుమార్,ఎడి సర్వే మునికన్నన్,తహశీల్దార్లు,విఆర్ఓలు,విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు సమస్యలు మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఆలూరు నియో జికవర్గం అన్ని విధాలుగా అభివృద్ధికి వెనక బడి ఉందని నియోజికవర్గ అభివృద్ధికి సహ కరించాలని కోరుతు సమస్యలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రకు నియోజికవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున వినతిపత్రం ఇచ్చారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.